మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :84 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 21-08-2024 పేజీలు :4 వెల : 2రూ

# టచ్ చేసి చూడు'.. 'చెత్తనంతా తొలగిస్తాం'..



**నమస్తే హైదరాబాద్ :** దివంగత నేతల విగ్రహాల కోసం నిగ్రహాలు కోల్పోయి కొట్లాటకు దిగడం మన పొలిటీషియన్లకు అలవాటే. తెలంగాణలో లేటెస్ట్‌గా ఆగ్రహ జ్వాలలు చెలరేగి.. సెంటిమంటల్ని రాజేస్తోంది అటువంటిదే ఒక విగ్రహ వివాదం. సచివాలయం ఆవరణలో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు పూనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారబడుతోంది విపక్ష బీఆర్ఎస్. మన తెలంగాణకు రాజీవ్ ఏమవుతాడు అని వాళు నిలదీస్తుంటే.. అడగడానికి నువ్వెవరు అని నిగ్గదీస్తోంది కాంగ్రెస్ పార్టీ. చెప్పు తెగుద్ది అంటూ రేవంత్‌రెడ్డి చేసిన ఘాటు వ్యాఖ్యలతో విగ్రహ దుమారం పొలిటికల్ తుఫాన్‌గా మారింది.దేశవ్యాప్తంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ నేతలు హైదరాబాద్ గాంధీభవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమాజిగూడలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి అంజలి ఘటించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఆయనతో పాటు దీపాదాస్ మున్షి, వీహెచ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నారు. అక్కడ చేసిన ప్రసంగంలో సచివాలయం ఆవరణలో రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటు ప్రస్తావన తీసుకొచ్చారు. అప్పటికే ఈ అంశంపై ముందస్తుగా కౌంటర్లిచ్చి కాక మీదుంది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ అస్తిత్వంతో ఆడుకుంటే ఊరుకునేది లేదు అని కేటీఆర్ చేసిన కామెంట్లకు.. ఘాటుగా కౌంటరిచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. అక్కడ కేసీఆర్ విగ్రహం పెట్టాలన్న ఉద్దేశంతోనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని అడ్డుకుంటున్నారని కేటీఆర్‌పై వెర్బల్ ఎటాక్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య డైలాగ్‌వార్ వేడెక్కింది. వేలాది కోట్లు దోచుకుని, వందలాది ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న వాళ్ల విగ్రహాల కంటే.. దేశం కోసం అమరుడైన రాజీవ్‌గాంధీ విగ్రహమే మేలన్నది కాంగ్రెస్ వాదన. తెలంగాణ తల్లిని అగౌరవపరిచి.. రాష్ట్రానికి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహం పెడితే ఊరుకునేది లేదని.. ఇంతకింతా తీర్చుకుంటామని బీఆర్ఎస్ మండిపడుతోంది. సెంటిమెంట్ టచ్చవుతోందన్న స్మెల్ రావడంతో కాంగ్రెస్ పార్టీ కూడా ఉలిక్కిపడింది.. మేలుకుంది. అదే సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామంటూ ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

## హైదరాబాద్‌ను వణికిస్తున్న వరుణుడు.



**నమస్తే హైదరాబాద్ :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో భాగ్యనగరం అతలాకుతలమైంది. మంగళవారం నగరంలో మరోసారి కుండపోత వర్షం కుమ్మరించింది. సోమవారం కురిసిన వర్షానికే ఇంకా నగరవాసులు కోలుకోలేదు. మళ్లీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు వణికిపోతున్నారు. మంగళవారం సాయంత్రం పంజాగుట్ట, బేగంపేట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎటు చూసిన మోకాళ్లలోతు వరద నీటి ప్రవాహంతో వాహనదారులు నరకయాతన పడ్డారు. పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.. జీహెచ్ఎంసీ అధికార యంత్రాంగం, డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తమయ్యాయి.సికింద్రాబాద్ లోని జవహర్ నగర్, పాపయ్య నగర్, సంతోష్ నగర్ లో వర్షపు ఇళ్లలోకి వచ్చి చేరింది. అటు, మలక్?పేట ప్రధాన రహదారి రైల్వే బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంకటేశ్వరనగర్, ఇందర్?సింగ్ నగర్, వాణినగర్?లలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ప్రశాంతి నగర్ వద్ద నాలా పొంగి రహదారుల్లోకి వరద నీరు ప్రవహిస్తోంది. భారీ వర్షానికి సనత్?నగర్ నుంచి వ్యక్తి మృతదేహం కొట్టుకొచ్చింది.

## తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్‌లు బదిలీ.. ఆమ్రపాలికి కీలక పదవి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణలో మరో ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో యంగ్ కలెక్టర్ ఆమ్రపాలి కాటాకు కీలక పదవి దక్కింది. ఆమెకు కొన్ని బాధ్యతలను తప్పించిన ప్రభుత్వం.. చివరికి కీలక పదవిలోనే కూర్చోబెట్టింది.

**బదిలీలు ఇలా..**

**తెలంగాణ రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు**

**ఆమ్రపాలి కాట నుంచి రెండు డిపార్ట్మెంట్లను తీసివేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**హెచ్ఎండిఏ జాయింట్ డైరెక్టర్, మూసి రివర్ డెవలప్మెంట్ బాధ్యతలను తొలగించిన సర్కార్**

**జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి బాధ్యతలు**

**మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఎండీగా దాన కిషోర్**

**హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాత్సవ**

**కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌గా ఛాహత్ బాజ్‌పేయ్**

**(హైదరాబాద్ వాటర్ వర్క్స్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మయాంక్ మిట్టల్**

**ఎండీగా సర్ఫరాజ్‌కు అదనపు బాధ్యతలు**

## వారికి రుణాలివ్వండి..

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, ఆగష్టు 20: ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు.వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళుతున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు.



2లో

## ఆ చిన్నారికి జీవితకాలపు ఉచిత బస్ పాస్.



**నమస్తే హైదరాబాద్ :** రాఖీ పౌర్ణమి నాడు గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో జన్మించిన చిన్నారికి జీవిత కాలంపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించేలా బస్‌పాస్‌ను అందిస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. అలాగే కండక్టర్‌తోపాటు గర్భిణీ డెలివరీకి సాయం చేసిన వనపర్తిలోని మదర్ అండ్ చైల్డ్ గవర్న్‌మెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్స్ అలివేలు మంగమ్మకు డీలక్స్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో ఏడాది పాటు ఉచితంగా ప్రయాణించే బస్‌పాస్‌ను అందించింది.

## కవిత బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 27న సుప్రీంకోర్టులో విచారణ



2లో

## పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేబినెట్ హోదా



**నమస్తే హైదరాబాద్ :** ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి.. ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తానని ఇచ్చిన మాట మేరకు.. కీలక పదవి ఇచ్చారు సీఎం రేవంత్. పోచారం శ్రీనివాస్ రెడ్డిని వ్యవసాయ శాఖ సలహాదారుడిగా రేవంత్ ప్రభుత్వం నియమించింది. కేవలం సలహాదారుడి నియమించటమే కాకుండా.. కేబినెట్ హోదాను కూడా కల్పించింది. పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు.. ప్రస్తుత మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ రెడ్డిని డెయిరీ కోఆపరేటివ్ ఫెడరేషన్ ఛైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.టీడీపీలో సుధీర్ఘ కాలం పాటు కొనసాగిన సీనియర్ నేత.. పోచారం శ్రీనివాసరెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ పార్టీని వీడి నాటి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఏర్పడిన తొలి ప్రభుత్వంలో కేసీఆర్ ఆయనకు వ్యవసాయ శాఖ మంత్రిగా

2లో

# వారికి రుణాలివ్వండి..

ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62% వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు.

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం.. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు.

# పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేబినెట్ హోదా

బాధ్యతలు అప్పగించారు. 2018లో రెండోసారి ఏర్పడిన ప్రభుత్వంలోనూ... అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు కట్టబెట్టారు. అయితే.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోచారం విజయం సాధించినప్పటికీ.. బీఆర్ఎస్ పార్టీ అమల్లోకి రాకపోవటంతో కేవలం ఎమ్మెల్యేగానే ఉండిపోయారు.పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాభవం చెందిన బీఆర్ఎస్‌లో ఉంటే తనతో పాటు కుమారుడి రాజకీయ భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకం అవుతుందనే ఉద్దేశంతో పోచారం సొంతగూటికి వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ ఆహ్వానించారు. దీంతో.. జూన్ 21న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పోచారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరే సమయంలోనే.. సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు కీలక హామీ ఇచ్చారు. పోచారం సీనియార్టీకి తగ్గట్టుగానే ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని మాట ఇచ్చారు. కాగా.. ఇచ్చిన మాట ప్రకారం పోచారం శ్రీనివాస రెడ్డికి మంత్రి పదవి దక్కుతుందని ప్రచారం కూడా జరిగింది. కట్ చేస్తే.. ఆయనను కేబినెట్ హోదాతో సలహాదారుడిగా నియమించటం విశేషం.

# కవిత బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 27న సుప్రీంకోర్టులో విచారణ

ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 22లోగా సమాధానం ఇస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ మంగళవార సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఈడీ, సీబీఐ తరపు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనానికి తెలిపారు. ఈడీ కౌంటర్ అఫిడవిట్ సిద్ధమవుతోందని, 22లోగా దాఖలు చేస్తామని రాజు తెలిపారు.ఈ మేరకు కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 12న సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థల సమాధానం కోరింది. మద్యం పాలసీ కేసులో సీబీఐ, ఈడీ వేర్వేరుగా కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. మార్చి 15న హైదరాబాద్‌లో కవితను ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

# రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి.



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్ లో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమము కాజీపేట డిజిల్ కాలనీ చౌరస్తానందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి జయంతి ఉత్సవాన్ని ప్రారంభించారు అనంతరం జరిగిన జయంతి కార్యక్రమంలో పసునూరి మనోహర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యుక్త వయసులో ప్రధానిగా ఈ దేశానికి ఎనలేని సేవలు చేసినారు ముఖ్యంగా యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును తీసుకువచ్చిన మహానుభావుడు ఈరోజు ప్రతి ఒక్కరూ వాడుతున్న సెల్ఫోన్ వ్యవస్థను కంప్యూటర్ టెక్నాలజీని తీసుకువచ్చి ప్రపంచంలోనే భారత దేశాన్ని గుర్తింపు తీసుకువచ్చినాడు ఆ మహానుభావుని ఆశయాలను కొనసాగిస్తున్న శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ ఆశయాలను అమలుపరుస్తూ ముందుకు వెళుతున్నారు పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరిచిన రాజీవ్ గాంధీ ఆశయాన్ని రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్నందుకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము దళితులకు అంబేద్కర్ ఆవాస యోజన కింద 12 లక్షల రూపాయలు మేనిఫెస్టోలో పెట్టినట్టుగా అందించాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజారపు యాదగిరి కంకణాల సురేందర్ కొండ్ర తిరుపతి బొబ్బిలి రవి పడకండి రాజేంద్రప్రసాద్ మోడం రాజేందర్ గౌడ్ ఖాన్ పెల్లి లక్ష్మణ్ జవాజీ నరేందర్ గద్దకోటి గండికోట సంపత్ కంది రాజు పులి మారి గోపి పోలిశెట్టి జార్జి మునిగాల ప్రసాద్ ధనరాజ్ నదునూరి రాజాలక్ష్మణ్ నదునూరి రాజా నదునూరి హరిప్రసాద్ తదితరులు హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన కృష్ణవేణి , నక్షత్ర



**విద్యార్థులకు కరాటే తో ఆరోగ్యం... రక్షణ**
**కరాటే కోచ్ లీడర్ బొంకూరి.. అరుణ**

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 20 : భువనగిరిలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు కృష్ణవేణి బ్రౌన్ మెడల్, డిజిఆర్ఎం పాఠశాలకు చెందిన 7 తరగతి విద్యార్థులు నక్షత్ర గోల్డ్ మెడల్ కష్టపడి కరాటే పోటీలో రాణించి మెడల్స్ సాధించడం అభినందనీయమని కరాటే కోచ్ లీడర్ బొంకురి అరుణ అన్నారు. వీరు మెడల్స్ సాధించడం పట్ల సుమన్ కరాటే సంస్థ అధ్యక్షుడు మాస్టర్ బూడిద సైదులు, తుంగతుర్తి హెచ్ ఎం ప్రవీణ్ కుమార్, మేధావులు వివిధ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దైనందిక జీవితంలో విద్యార్థులకు ,యువతకు కరాటే తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

## పేర్ల నాగయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 20:ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ పాలన 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని, ప్రజలను నిర్లక్ష్యం చేశారని, ప్రజా సమస్యలను పరిష్కరించకుండా దాటవేశారని, మేము అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తామని అనేక రకాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తి అయి నా, నామ్ కే వాస్తే ఒకటి రెండు పథకాలను అమలు చేసి మిగతా సమస్యలను గాలికి వదిలేశారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందకపోవడం వలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 22న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేస్తూ ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు పెన్షన్లను



పెంచుతూ వెంటనే మంజూరు చేయాలని, మహిళలకు నెలకు 2500 పథకాన్ని అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల పథకాన్ని అమలు చేయాలని, అసంఘటిత రంగంలోని కార్మికులందరికీ వారి జీవన ప్రమాణానికి అనుగుణంగా జీతాలు పెంచుతూ, వారికి భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇస్తూ రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్లతో ఈనెల 22న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ప్రదర్శన, ఇందిరా పార్క్ లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, దీనికి ప్రజలు ప్రజాతంత్ర వాదులు మేధావులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మన్న, పి ఓ డబ్ల్యు తుంగతుర్తి డివిజన్ నాయకులు పేర్ల మల్లమ్మ, ఐఎఫ్టియు నాయకులు మామిడి సుధాకర్, టీ.మీనయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి... జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : హొభారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మాన్ సూన్ సహా అనుబంధ విభాగాలన్ని అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. ప్రధానంగా ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా యుద్ధ ప్రాతిపదికన వరద నివారణ చర్యలను చేపట్టాలన్నారు. భారీ వర్షం నేపథ్యంలో శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని నెక్టార్ గార్డెన్స్?? గచ్చిబౌలి రోడ్ 1, బయోడైవర్సిటీ కూడలి, ఇందిరా నగర్, ఆలింద్ కాలనీ, లింగంపల్లి ప్రాంతాలలో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రహదారులపై నిలిచిన వరద నీటి నివారణ చర్యలను పరిశీలించి పలు సూచనలు చేసారు. అనంతరం జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరద నీరు కాలనీలను ముంచెత్తకుండా నాలాల్లో అడ్డుపడే వ్యర్థాలను వెంటనే తొలగించాలని, డ్రైనేజీలో నీరు వెళ్లిపోయేలా ఎటువంటి ఆటంకాలున్నా శుభ్రం చేయాలని సూచించారు. జోన్‌లో మూడు ప్రాంతాలలో వరద నీటిని మళ్లించేందుకు హోల్డింగ్ స్ట్రక్చర్ల నిర్మాణాలను చేపడుతున్నట్లు, వాటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రహదారులు, నాలాల పక్కన ఎటువంటి వ్యర్థాలు పేరుకోకుండా ఎప్పటికపుడు తొలగించాలని, లేని పక్షంలో ముంపుకు దారి తీసే ప్రమాదం ఉందని జోనల్ కమీషనర్ పేర్కొన్నారు. మాన్ సూన్ బృందాలు క్షేత్రస్థాయిలో ఉండి వరద నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని జోనల్ కమీషనర్ స్పష్టం చేసారు. ఆయన వెంట ఎస్‌ఈ శంకర్, డీసీ రజనీకాంత్‌రెడ్డి , రమేష్ ఇతర అధికారులున్నారు.



# ప్రతి ఒక్క రైతుకి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలి..!

## రైతులకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

జనగామ జిల్లా, దేవర్పుల (నమస్తే హైదరాబాద్): జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సింగారాజుపల్లి గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ముందు రుణ మాఫీ కానీ రైతులు చేపట్టిన ధర్నాలో రైతులకి మద్దతుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు ఏకకాలంలో ఎలాంటి షరతులు లేకుండా





రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మొదటగా రైతు రుణమాఫీకి 49,500 కోట్ల అవసరమని చెప్పి మళ్ళీ మాట మార్చి క్యాబినెట్లో 31 వేల కోట్లు సరిపోతాయని చెప్పి మళ్లీ మాట మార్చి బడ్జెట్లో కేటాయించింది కేవలం 26 వేల కోట్లు మాత్రమేఅని ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిందని చేసిన రుణమాఫీ కేవలం 17 వేల కోట్లు మాత్రమే అని అన్నారు ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి రైతులను మోసం చేస్తుందని అన్నారు పాలకుర్తి నియోజకవర్గం లో కనీసం పంట పండించేందుకు రైతులకు సాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని వెంటనే ఈ ప్రభుత్వం దిగి వచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగునీరు అంది ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు కనీసం 40% కూడా రుణమాఫీ కాకముందే రుణమాఫీ మొత్తం పూర్తయిందని సంబరాలు చేసుకోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వం రైతుల పట్ల ఎంత దుర్మార్గంగా ఆలోచిస్తుందో తెలుస్తుందన్నారు రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ కావాల్సిన రైతులు 47 లక్షల మంది ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, కొల్లూరు సోమయ్య. పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ కోతాటి నరసింహులు,వంగ అర్జున్ ,రామ్ సింగ్, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి నిమజ్జన సందర్భంగా ఎదులాబాద్ చెరువును పర్యవేక్షించిన - డిసిపి పద్మజ, పావని జంగయ్య యాదవ్

ఘట్కేసర్ ఆగస్టు 20 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వినాయక చవితి పండుగలో భాగంగా నిమజ్జనం కార్యక్రమం గురించి మంగళవారం నాడు డిసిపి పద్మజ, చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, పోచారం మున్సిపల్ కమిషనర్ వేమారెడ్డి మరియు ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు ఆధ్వర్యంలో ఎదులాబాద్ లోని చెరువును పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి ముల్లి పావని జంగయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మా మున్సిపాలిటీ నుండి మా



యొక్క పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ప్రజలు, ఎదులాబాద్ ప్రాంతవాసులు పాల్గొన్నారు.


# స్వర్గీయ మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు




ఘట్కేసర్ ఆగస్టు 20 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్బంగా వారి జయంతి కార్యక్రమన్ని అన్నోజిగూడ ఫ్లైఓవర్ దగ్గర ఉదయం 10 గంటలకు భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి బి.బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసినటువంటి సేవలు మరువలేనివి అతి చిన్న వయసులో భారత ప్రధానమంత్రి పదవి చేపట్టిన స్వర్గీయ రాజీవ్ గాంధీ భారత దేశంలో ఆధునీకికరణ, కంప్యూటర్లు, టెలి కమ్యూనికేషన్ వంటి రంగాలలో అనేక ముఖ్యమైన సంస్కరణలు ప్రవేశపెట్టాడని ,విదేశీ విధానంలో అనేక మార్పులు తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషించారని, స్థానిక సంస్థలలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారని , దేశంలో యువతీ యువకులకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ దని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, టీం రేవంత్ రెడ్డి మెంబర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపాలిటీ పదో వార్డ్ కౌన్సిలర్ బాలగౌని వెంకటేష్ గౌడ్, ఇటికాల కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు చంద్రకాంత్ ఓబిసిఎల్ కన్వీనర్ పోచారం మున్సిపాలిటీ, పోచారం మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ బద్రి హేమంత్, బద్దం మల్లికార్జున్ రెడ్డి జిల్లా అసెంబ్లీ సెక్రటరీ మరియు పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యూత్ ఇంచార్జి, సహదేవ్ గౌడ్ , ఈగ శ్రీశైలం,కొంతం శంకర్ రెడ్డి బద్దం శ్రీనివాస్ రెడ్డి బద్దం వెంకటరెడ్డి మెట్టు నరసింహారెడ్డి నవాబ్, పాండు నాయక్ ప్రభాకర్ గౌడ్,విజయ్ రెడ్డి,నరేష్ గౌడ్ ఆంజనేయులు గౌడ్,అచ్చిని సతీష్ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నేడు శంకర్ పల్లి కి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాక....

నమస్తే హైదరాబాద్ : శంకర్పల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన వైభవ్ మినీ ఏసి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించనున్నట్లు యాజమాన్యం పురం గోపికృష్ణ, రాజశేఖర్ ఓ ప్రకటన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరపల్లి లోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మినీ ఏసీ ఫంక్షన్ హాల్ ను స్పీకర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామిన భీమ్ భరత్ తో పాటు పలువురు నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు




# సర్దార్ సర్వాయి పాపన్న ఉత్సవాలు



ఘట్కేసర్ ఆగస్టు 20 నమస్తే హైదరాబాద్ మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఓ ఆర్ ఆర్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. జాతీయ కమిటీ అధ్యక్షులు నక్క కృష్ణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు రేవంట్ల మల్లేష్ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి నక్క మహేందర్ గౌడ్, వీరిచే జాతీయ ప్రచార కమిటీ కార్యదర్శిగా కొన్నే సతీష్ గౌడ్ను నియమించిన సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న ఉత్సవాలు పురస్కరించుకొని ఘట్కేసర్ ప్రాంత గౌడవాసులు సతీష్ గౌడ్ ని సన్మానించి, జ్ఞాపికని బహుకరించారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్ గౌడ్, బండారి అంజి గౌడ్, సారా శ్రీనివాస్ గౌడ్, బాలానగర్ సురేష్ గౌడ్, ఘట్కేసర్ గౌడ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# మడికొండ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పుల్యాల కిషన్




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి హనుమకొండ జిల్లా .కాజీపేట మండల కాజీపేట ఏసిపి ఆఫీస్ పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పుల్యాల కిషన్ అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులు నేరుగా వచ్చి తమకే ఫిర్యాదు లు చేయాలని అన్నారు మధ్యవర్తి లేకుండా నేరుగా రావచ్చు అని అన్నారు ఏ లాంటి ఆపదలోన 100 డయల్ చేయాలని అన్నారు

# అసిస్టెంట్ లైన్ మెన్ గా పదోన్నతి పొందిన ఆంగోతు శ్రీను



నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఆగస్టు 20) నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డి పల్లి గ్రామంలో విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆంగోతు శ్రీను అసిస్టెంట్ లైన్మెన్ గా పదోన్నతి పొందారు. ఏఈ మహేంద్ర కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ మహేంద్ర కుమార్ మరియు సిబ్బంది ఆయనను అభినందించారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




**నమస్తే హైదరాబాద్ :** హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ చిన్నబత్తిని మత్యాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హైదరాబాద్లోని మెట్టుగూడ పరిధిలో గల ఆంథోని చర్చి దగ్గర బాటసారులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మత్యాస్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులకు ఉన్నత చదువుల కొరకు ఆర్థిక సహాయం చేస్తున్నామని, ఒంటరి మహిళకు కుట్టుమిషిన్ పంపిణి,భవిష్యత్తు లొ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. వారితో పాటు సొసైటీ సభ్యులు చిన్న బత్తిని ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# అధికారుల పై ఆరోపణలు సరికావు

- ప్రతి పైసా ప్రభుత్వం కె చెల్లిస్తున్నాము
- విద్యుత్ ఏ ఈ పై ఆరోపణ సరికాదు
- గత ప్రభుత్వం ఇచ్చిన డబుల్ ఇండ్లు అంత అక్రమం



**మేడిపల్లి, ఆగస్టు 20(నమస్తే హైదరాబాద్):** ప్రభుత్వ అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పేదల ఇండ్లు కొల్లగొట్టాలని చూస్తున్న కొందరి దుర్మార్గులకు తగు రీతిలో సమాధానం చెప్తామని పర్వతపూర్ డబుల్ బెడ్ రూమ్ వాసులు హెచ్చరించారు పర్వతపూర్ గ్రామంలో 30- 40 సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి భూ పోరాటంలో గతంలో ప్రభుత్వ సీలింగ్ అయినటువంటి సర్వే నెంబర్ 1, 10 ,11 లో పర్వతపూర్ గ్రామ పేదలకు 60 గజాల చొప్పున ప్లాట్లు ఇచ్చి పట్టాలు ఇచ్చి వాటిని ఇండ్లు కట్టుకోకుండా ఆపినటువంటి నాయకులు 2016లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పర్వతపూర గ్రామ పేదలకు ఇస్తామని హామీ ఇచ్చి 2023లో గుట్టు సప్పుడు కాకుండా దొంగ చాటుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గత ప్రభుత్వ హయాంలో కార్పొరేటర్లు వారి అనుచరులు అమ్ముకొని పేదలకు దక్కాల్సినటువంటి డబుల్ బెడ్రూమ్ ఇల్లు బహుల అంతస్తుల భవనాలు కలిగిన సంపన్నులకు కేటాయించడం ఒకే ఇంట్లో నలుగురికి ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్ రూమ్ పథకంలో అవకతవకలు జరిగినట్టుగా స్థానిక గ్రామ ప్రజలు గుర్తించి వారి స్థలాల్లో కట్టిన ఇండ్లు వారికి ఇవ్వకుండా మోసం చేయడంపై వారు గత రెండు సంవత్సరాలుగా ఆ ఇండ్లలో నివాసముంటూ జరిగిన అవినీతిని ఆధారాలతో సహా బయటకు తీసి ఎమ్మార్వో కి ఆర్డిఓ కి కలెక్టర్ కి రాష్ట్ర మంత్రికి ఎన్నోసార్లు విన్నవించారని ఈ విషయాలు తెలుసుకున్న టువంటి అధికారులు కూడా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అవకతవకలపై విచారణ మొదలుపెట్టారు ఇలాంటి తరుణంలో వారికి ప్రభుత్వం కనీస వసతులు కల్పించకుండా వారిని చిమ్మ చీకట్లో వదిలేయడం జరిగింది వారు సాయంత్రం పూట కరెంటు తగిలించుకోవడంతో వారిపై విద్యుత్ అధికారులు కేసు నమోదు చేసి దానికి సంబంధించినటువంటి పెనాల్టీ రుసుములు తీసుకోవడం జరుగుతుంది ఇదే తరుణంలో అధికారులపై లంచాలు తీసుకుంటున్నారని వారికి సహకరిస్తున్నారని వసూళ్లు చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తూ పేదల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నారు ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ తాము ఎవరు కూడా అక్రమవసుల్లకు పాల్పడుతలేదని ప్రతి ఒక్క రూపాయి ఎవరి ఇంటికి ఎవరు జేబుకి వెళ్లకుండా ప్రభుత్వంకే కడుతున్నామని తాము చేసిన కరెంటు దొంగతనానికి విద్యుత్ శాఖ వారికి ప్రతినెల ఫైన్ తో పాటు యూజర్ వినియోగ చార్జీలు కూడా చెల్లిస్తూ ప్రతి నెల రసీదులు తీసుకుంటున్నామని ఇక్కడ ఉన్నటువంటి మోటర్ కి కమర్షియల్ మీటర్ ఉన్నది ప్రతి నెల ఆ మీటర్ కూడా బిల్లు తామే కట్టుకుంటున్నామని చివరికి గల్లీలో జరుపుకునే గణేష్ పండుగ చందాల గురించి కూడా అక్రమ వసూల్ అంటూ కొన్ని పత్రికలు రాయడం చాలా బాధాకరమని ఏ కాలనీలలో కూడా చందాలు తీసుకోవటం లేదా ప్రతి కాలనీలో కూడా కనీసం పండుగ వస్తే ఈ ప్రతి ఇంటికి చందా తీసుకోవడం అందరికీ తెలిసిన విషయమే పైసా పైసా కూలి నాలి చేసి కూడబెట్టుకొని బతుకుతున్న పేదలపై ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా బురదలో వరదలలో చిమ్మ చీకట్లో బతుకుతున్న తమపై కొన్ని కొంతమంది నాయకులు చేస్తున్నటువంటి కుట్ర చాలా బాధాకరమని వారు తెలిపారు ఈ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని అర్హులైన పేదలందరికీ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చేంతవరకు ఇక్కడే ఉంటామని వారు తెలిపారు గత ప్రభుత్వం చేసినటువంటి కుట్రలు ప్రజలందరూ తెలుసుకొని ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపారని గత ప్రభుత్వం ఇచ్చినటువంటి పట్టాలు కూడా అతి త్వరలోనే పూర్తిగా రద్దయి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వంగా మేం భావిస్తున్నామని వారు మాకు సరైన న్యాయం చేస్తారని ఆశావాహ వ్యక్తం చేశారు

# చైతన్య యాత్రను జయప్రదం చేయాలి



**నమస్తే హైదరాబాద్ :** సెప్టెంబర్ 1వ తేదీన భువనగిరి పట్టణ కేంద్రంలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టాపూర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కదిరేని స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చైతన్య యాత్రకు కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ హాజరవుతారని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులంతా చైతన్య యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు మంటి రమేష్, సీనియర్ నాయకులు శీలం స్వామి, జిల్లా నాయకులు మల్లం వెంకటేశం, చౌటుప్పల్ మండలాధ్యక్షులు గట్టు సుధాకర్, రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్, బిబినగర్ మండలాధ్యక్షులు ధారావత్ చంద్రభాను, నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, ఇమామ్, చౌటుప్పల్ శ్రీనివాస్, గంగదారి సత్తయ్య, గణేష్, మంటి లింగయ్య, పబ్బు లక్ష్మయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాహుల్ గాంధీ 80వ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి అతి చిన్న వయస్సులోనే ప్రధాన మంత్రిగా దేశ ప్రజలకు సేవలు అందించారని,దేశ ప్రజలకు నూతన సాంకేతికతను పరిచయ చేసిన మార్గదర్శకుడని, యువతకు ఓటుహక్కు 21 సంవత్సరాలు ఉన్న దానిని 18 సంవత్సరాలకు కుదించారని,దేశ ప్రజలకు తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగ జీవి రాజీవ్ గాంధీ అని అన్నారు. భారతదేశం సాంకేతికంగా ప్రపంచ దేశాలకు దీటుగా వెలగడానికి రాజీవ్ గాంధీ కృషి ఎంతో ఉందని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మల యుగేందర్




రెడ్డీ, పబ్బు ఉపేందర్ బోస్, కంకల కిష్టయ్య, సురేందర్, బత్తిని సహదేవ్, చిలుగురి సత్తిరెడ్డి, దయ్యాల శ్రీశైలం, కుందారపు కొమరయ్య, మామిడి నరేందర్ రెడ్డి, ఈతాప రాములు, గంజి నారాయణ, జక్క జంగరెడ్డి, ఎమ్మె లింగుస్వామి, బత్తిని నగేష్, వరుణ్, మైసోళ్ల ప్రవీణ్, కూర వెంకటేశ్, కుందరాపు శివ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ ఆరు డైరెక్టర్ల స్థానాలకు నోటిఫికేషన్ విడుదల.......

**వచ్చే నెల 4న, నామినేషన్లు , 13న ఎన్నికలు.... ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి.....**

**నమస్తే హైదరాబాద్ :** మదర్ డైరీలో భారీగా ఖాళీ అయిన ఆరు డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. మంగళవారం ఎన్నికల అధికారి వెంకటరెడ్డి ప్రకటనలో వివరాలు తెలిపారు. గత ఏడాది 9వ నెలలో ఖాళీ అయిన మూడు స్థానాలకు అదేవిధంగా ఈ ఏడాది తొమ్మిదో నెలలో ఖాళీ అయ్యే మూడు స్థానాలకు మొత్తం ఆరు స్థానాల డైరెక్టర్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత వివరాలను ఆయా సొసైటీలకు పంపినట్లు చెప్పారు 10,000 రూపాయల నామినేషన్ ఫీజు చెల్లించి నామినేషన్ దాఖలు చేయవచ్చునని ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు వచ్చే నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు మదర్ డైరీ కార్యాలయంలో నామినేషన్ల పత్రాలు ఉచితంగా అందజేయబడుతున్నాయని చెప్పారు. వచ్చే నెల 4వ, తేదీన నామినేషన్ల స్వీకరణ, 5వ, తేదీన నామినేషన్ల పరిశీలన అదే తేదీన చెల్లుబాటు అయిన నామినేషన్ల జాబితా 6వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు సాయంత్రం పోటీల అభ్యర్థుల జాబితా గుర్తుల కేటాయింపు జరుగుతుందని ఏకగ్రీవమైతే డైరెక్టర్ల వివరాలు ప్రకటించబడతాయని ఎన్నికలు అనివార్యమైతేపోటీ అభ్యర్థుల గుర్తులను కేటాయించి 13వ, తేదీ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అదే రోజు సాయంత్రం లెక్కింపు, మరుసటి రోజు 14వ, తేదీ గెలుపొందిన ఆరుగురు డైరెక్టర్లు పదవిలో ఉన్న తొమ్మిది మందితో కలిపి 15 మంది డైరెక్టర్లలో ఒకరిని చైర్మన్ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.

# ధరణిలోని లోపాలు సవరించాలి రైతు -నాయకుడు చేతిరెడ్డి లింగారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** ధరణిలోని లోపాలు సవరించాలని గజ్వేల్ రైతు నాయకుడు చేతి రెడ్డి లింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతులతో కలిసి గజ్వేల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా ఆర్డిఓ కార్యాలయం వెళ్లి అక్కడ ఆర్డీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా చేతి రెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ నిజాం రాజుల పాలనలో ఉండబడే విధానంలో ఉండే జాగిర్దారులు, భూస్వాములు, ఇనామ్ దారులు, దేశముఖ్ లకు ఒక్కొక్కరికి ఒకరకం విదానంగా వందల ఎకరాల నుండి వేల ఎకరాలగా కొన్ని గ్రామాలు గ్రామాలుగా వారి ఆధీనంలో ఉండి కుటుంబ యజమాని మీదనే పట్టా హక్కు ఉండేదన్నారు. అందులో నుండి కొందరు రైతులు భూములు కొనాలన్న ఒక దగ్గర కలిసి నమ్మకమైన వ్యక్తి తో కొంటే ఆ పట్టా హక్కులు కొన్న యజమాని పేరు మీద కల్పించే వారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెవిన్యూ చట్టాన్ని అమలుపరుస్తూ 1954లో కాస్రా పహాని రాసుకుంటూ కాస్తు చేసే రైతులకు పట్టా హక్కులు కల్పించారు. ఇంకా భూస్వాములు వారి భూములు అమ్మకాలు చేసినప్పుడు వారి భూముల వద్దకు వెళ్ళినప్పుడు వెళ్లే తోవ విడిచిపెట్టి అమ్మకాలు జరిపే వారన్నారు. తోవ విడిచిన భూములు ఉండటం వల్ల చిన్న చిన్న నెంబర్ కొన్ని మిగిలిపోయాయి అన్నారు. రిజిస్ట్రేషన్ కు రెవెన్యూ



ధర ఎక్కువ ఉండటంతో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోలేక సాదా బైనమాలోనే ఉన్నారన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వలన భూస్వాములకే పట్టా హక్కులు కల్పించారన్నారు. కబ్జాలో ఉన్న రైతులు కొందరు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకుని నష్టపోయారన్నారు. డబ్బులు ఇవ్వనని రైతులు కొంత భూమి వదులుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. అటువంటి భూములను,తొవ్వల భూములను అవకాశవాదులకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ధరణి రికార్డు ప్రకారము భూమ్మీద హద్దులు వేయించుకొని, రిజిస్ట్రేషన్ చేయించుకొని కోర్టుకు వెళ్లి ఇంజిషన్ ఆర్డర్ తెచ్చుకుని రైతులను భయంభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వెంటనే రెవెన్యూ నిజ నిర్ధారణ కమిటీ వేసి రైతు వేదిక ద్వారా పరిశీలన చేసి భూ యాజమాన్య దారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు రాజేశం, రైతులు, సిహెచ్ నారాయణరెడ్డి, చెక్కిల్ల శ్రీనివాస్ గౌడ్, బోయిని యాదయ్య, మర్కంటి నరసింహులు, గుండ్ర నర్సయ్య, ఎండి షరీఫ్, కానుగంటి విట్టల్, నాగపూరి రమేష్, కదుల్ల కుమార్, బోయిని పుష్ప, గట్టు ఆంజనేయులు, కొలుపుల సాగర్, బెదరమైన బిక్షపతి, పూదరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..